



నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 11 మే 2025 పేజీలు 9

# కడ్తాల్‌లో వీర జవాన్లకు ఘన నివాళులు






- మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో భారీ ర్యాలీ
- పాకిస్తాన్ ఉగ్రవాదులకు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడం సిగ్గుచేటు
- దేశరక్షణలో ప్రాణాలొడ్డిన అమర జవాన్ల కుటుంబాలకు ప్రజలంతా బాసటగా నిలువాలి
- కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 10): భారత్‌లోకి అక్రమంగా చొరబడేందుకు యత్నించిన పాకిస్తాన్ ఉగ్రవాదులను హతమార్చి దేశరక్షణలో ప్రాణాలొడ్డిన అమర జవాన్ల కుటుంబాలకు ప్రజలంతా బాసటగా నిలువాలని కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్ పిలుపునిచ్చారు. సామాన్యుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను భారత రక్షణ దళాలు ఆపరేషన్ సింధూర్‌తో మట్టుబెడితే అలాంటి ముష్కరులకు పాకిస్తాన్ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడం సిగ్గుచేటని, ఉగ్రవాదాన్ని పెంపిపోశిస్తున్న పాకిస్తాన్ తీరును ప్రపంచదేశాలన్ని ఈసడించుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. భారత్‌లోకి చొరబడుతున్న పాకిస్తాన్ ఉగ్రవాదులను అడ్డుకునే యత్నంలో వీరమరణం పొందిన అమర జవాన్లు మురళినాయక్, సచిన్‌యాదవ్‌లకు సంతాపసూచకంగా శనివారం కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలు చేబూని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీలు, కులమతాలకు అతీతంగా ప్రజలు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ర్యాలీ కొనసాగింది. అనంతరం మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు భారత్ ఆపరేషన్ సింధూర్‌తో సరైన బుద్ధి చెప్పడం జరిగిందన్నారు. పాకిస్తాన్లో టెర్రరిస్టులు చనిపోతే ఆ ప్రభుత్వం అక్కడి సైన్యం ఉగ్రవాదులకు లాంచనప్రాయంగా అంత్యక్రియలు నిర్వహించడం సిగ్గుచేటని మండిపడ్డారు. యుద్ధంలో వీరమరణం పొందిన సైనికుల కంటే టెర్రరిస్టులకే పాకిస్తాన్ ఎక్కువ ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఇప్పటికైనా పాకిస్తాన్ క్షమాపణ చెప్పి వెనకడుగు వేయకపోతే భారత్ చేతిలో కుక్కచావు తప్పదని దశరథ్‌నాయక్ హెచ్చరించారు. పాకిస్తాన్ ని మట్టి కరిపించడానికి భారతదేశ సైనికులు అవసరం లేదని కేవలం తెలంగాణలో ఉన్న మహిళలే చాలన్నారు. భారత మహిళలు తలుచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ అనే పేరే ఉండదని ఆయన ఉద్ఘాటించారు. భారతదేశం ఎవరి జోలికి వెళ్ళదని తన జోలికి ఎవ్వరు వచ్చిన వదిలిపెట్టే ప్రసక్తి లేదని తెలిపారు. యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్, సచిన్ యాదవ్‌ల మరణం వృధా కానివ్వమనీ దానికి ప్రతికారం ఖచ్చితంగా భారత సైన్యం తీసుకుంటుందని దశరథ్‌నాయక్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్‌లు తులసిరామ్‌నాయక్, లోకేష్ నాయక్ వివిధ పార్టీలు, సంఘాల నాయకులు ఎర్రోళ్ల రాఘవేందర్, రాందాస్ నాయక్, పాండు నాయక్, మన్యా నాయక్, రెడ్య నాయక్, రవీందర్ రెడ్డి, రామచంద్రయ్య, జైపాల్ నాయక్, కళ్యాణ్ నాయక్, రమేష్ నాయక్, సరియా నాయక్, శ్రీను నాయక్, శివరాం, శ్రీకాంత్, శ్రీను, అంజి, సోమ్లా, కుమార్, సక్రు, శ్రీకాంత్ నాయక్, రాజు, బిచ్య, మధు, సురేష్, సతీష్, శ్యామ్, శంకర్, రవి నాయక్, మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల బెడదని తగ్గించాలి



మణికొండ మేజర్ న్యూస్ (మే 10): వీధి కుక్కల బెడదని తగ్గించానలని సీతారాం దూళిపాళ అన్నారు. గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజా సమస్యలు తెలుసుకునే కార్యక్రమం ద్వారా బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్ పరిధి అల్కాపూర్ రోడ్ నెంబర్1,2లో నాయకులు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దీనిలో భాగంగా స్థానికులు మాట్లాడుతూ విద్యుత్ సరిగా రావడం లేదని దీనివల్ల ఇంట్లో విద్యుత్ సబంధించి పరికరాలు కాలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీధి లైట్లు వెలగడం లేదని, వీధి కుక్కలు ఎక్కువగా ఉన్నాయని, దొమల బెడుద నివారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుట్టమీది నరేందర్, బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి, షేక్ ఆరిఫ్ మహ్మద్, బొడ్డు శ్రీధర్, సుమనళిని, యాలల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 20న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

- వలస కార్మికుల శ్రమను దోచుకుంటున్న చందన్ వెల్లి పరిశ్రమల యాజమాన్యాలు
- సిఐటియు చందనవెల్లి ఇండస్ట్రీస్ కన్వీనర్ అల్లి దేవేందర్



షాబాద్ మేజర్ న్యూస్ ( మే 10 ) : సిఐటియు చందనవెల్లి క్లస్టర్ ఆధ్వర్యంలో మే 20 దేశవ్యాప్త సమ్మె కు సంబంధించిన వాల్‌పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ

మిగతా 4లో

# పీడీ సమస్యలను పరిష్కరించాలని నరేందర్‌రెడ్డికి వినతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 10) : రాష్ట్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో పనిచేసే పీడీ(ఫిజికల్ డైరెక్టర్స్)ల సమస్యలను పరిష్కరించాలని సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని పీడీల సంఘం నాయకులు కలిసి కోరారు. శనివారం నగరంలోని ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని మోడల్ స్కూల్స్ పీడీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మోడల్ స్కూల్‌లో గత 12 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయినప్పటికి వరకు ఉద్యోగ భద్రత లేదని సకాలంలో వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. జీవో 254 ప్రకారం న్యాయం చేయాలన్నారు. సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు ప్రధాన నాయకులను కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని కోరడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఆయన సమస్యలు విని సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈకార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు శ్రీనునాయక్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సతీష్ తదితరులు ఉన్నారు.

# బీసి సేన మహిళా కమిటీ ఎన్నిక



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 10): మండల పరిధిలోని దేవుని పల్లి గ్రామంలో శనివారం చించోడ్ గ్రామానికి సంబందించిన జాతీయ మహిళా బీసి సేన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింద ని ఫరూక్‌నగర్ మండల అధ్యక్షురాలు జలజ తెలిపారు. చించోడ్ గ్రామ మహిళా అధ్యక్షురాలిగా కటిక శోభ, ఉపాధ్యక్షురాలుగా భాగ్య, ప్రధాన కార్యదర్శిగా మంగలి సంతోష, మంగలి శశికళ, కోశాదికారిగా చౌడూరు సునితలను ఎన్నుకున్నట్లు ఆమె తె లిపారు. బీసిలు అన్ని రంగాల్లో ముందుకు పోయినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, బీసిలంతా ఏకమై తమ హక్కులను సాదించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, బీసీ సేన నాయకులు సుధాకర్, వెంకటేశ్, బాల్‌రాజ్, ప్యాట జయశ్రీకాంత్, స్రవంతి, వసంత, శారధ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

## –చేవెళ్ల ఇంచార్జీ అందే బాబయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 10) : బీజేపీ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని చేవెళ్ల ఇంచార్జీ అందే బాబయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో మండల పార్టీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఇంచార్జీ అందే బాబయ్య, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్‌రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. చేవెళ్ల మండలంలో కొత్తగా మున్సిపాలిటీ ఏర్పాటు కావడంతో మున్సిపాలిటీ పరిధిలో ఒక్కరు రూరల్‌కు ఒకరు పార్టీ అధ్యక్షులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా మండల కమిటీని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి



పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. మండల కమిటీలో పదవుల కోసం ఆసక్తి ఉన్న వారి పేర్లను ఈ సమావేశంలో సేకరించడం జరిగిందన్నారు. వారిలో ఎవరు ఏఏ పదవులకు ఎంపిక చేయాలనే విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి ప్రకటించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులు బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉపయోగించుకోవాలన్నారు. ఈసమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకులు వెంకటేశం, నర్సింహ్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కుమార్‌గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు అనంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఆంజనేయులుగౌడ్, జయశంకర్, ఉమాశంకర్‌రెడ్డి, బర్ల క్రిష్ణ, ధనుష్‌రెడ్డి, సందీప్, తిరుపతిరెడ్డి, కృష్ణ, మధు తదితరులు ఉన్నారు.

## భారత సైన్యానికి మద్దతుగా మల్కాజిగిరిలో బీజేపీ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ, ఆలయాల్లో ప్రత్యేక పూజలు






మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఆపరేషన్ సిందూర్ లో ఎనలేని ధైర్య సాహసాలను ప్రదర్శిస్తూ ప్రాణాలకు తెగించి పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా బీజేపీ ఆధ్వర్యంలో మల్కాజిగిరిలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. నేరేడ్ మెట్ నుంచి మల్కాజిగిరి చౌరస్తా వరకూ భారత్ మాతాకీ జై అంటూ బీజేపీ కార్పొ రేటర్లు, నాయకులు బిగ్గరగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయంలో పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ కార్పొ రేటర్లు, నాయకులు మాట్లాడుతూ...వీర జవాన్ల త్యాగాలు స్ఫూర్తివంతం, చిరస్మరణీ యమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట ర్లు శ్రవణ్, గున్నాల సునీత శేఖర్ యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు ఆర్ కే శ్రీనివాస్, ప్రియతం రామకృష్ణ, శ్రీనివాస్ ముదిరాజ్, గున్నాల చంద్రశేఖర్ యాదవ్, ప్రసన్న కుమా రి, డీటీపీ రామకృష్ణ, గోపు రమణారెడ్డి, జై శ్రీరాం కిరణ్, ఉడుత నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ ప్రయోజనాల కోసమే కులమతాలను పెంచి పోషిస్తున్నారు

## బీకేఎంయు రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 10) : రాజకీయ ప్రయోజనాల కోసమే కులమతాలను పెంచి పోషిస్తున్నారని బీకేఎంయు రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో శనివారం సీపీఐ పార్టీ వంద సంవత్సరాల ఉత్సవాల్లో భాగంగా బీకేఎంయు జిల్లా అధ్యక్షులు అంజయ్య ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సెమినార్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీకేఎంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య, సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్యలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశంలో అధికారిక లెక్కల ప్రకారం మూడు వేల కులాల ఉన్నాయని 25వేల ఉపకులాలు ఉన్నాయని 8మతాలు ఉన్నాయని తెలిపారు. ఇందులో నూటికి 80శాతం మంది హిందూ మతం విశ్వసిస్తున్నారని తెలిపారు. కులాలు, మతాలు రాజకీయ ప్రయోజనాల కోసం అధికార దాహం కోసం పుట్టినవేనని, కులమతాలను రెచ్చగొట్టి వారిపబ్బం గడుపుకుంటాన్నారని మండిపడ్డారు. దేశంలో వృత్తులను బట్టి కులాలను అంటగట్టారని ఇప్పుడు వృత్తులన్ని పోయాయి అన్ని కులాల వారు అన్యవృత్తులను చేస్తున్నారని కాని కులాలు మాత్రం పోలేదన్నారు. ఈ కుల పీడ ప్రజలను పట్టిపీడిస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ప్రజలను అభివృద్ధి వైపు నడిపించడంలో విఫలమవుతున్నాయన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే రాజకీయ నాయకులు ఉంటే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. యువత, ప్రజానీకం మత సామరస్యాన్ని పాటించి అందరూ కలిసి మెలిసి ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కె.రామస్వామి, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభులింగం, మహిళ అధ్యక్షురాలు మంజుల, ఎండీ మక్బుల్, మండల పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు శ్రీనివాస్,సుదీర్, జంగయ్య, నరసింహ, స్వరూప, యశోద, రాములు తదితరులు ఉన్నారు.

## మహిళల అభ్యున్నతికి

# ప్రభుత్వం పెద్దపీట...

◆ పరిగి ఎమ్మెల్యే టి ఆర్ ఆర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టి ఆర్ ఆర్.

**పరిగి. మేజర్ న్యూస్ (ఏప్రిల్ 10).**

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి అన్నారు. పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో) ఎస్సీ కార్పోరేషన్ సహకారంతో 3 నెలలు ఉచిత కుట్టు మిషన్ శిక్షణపూర్తి చేసుకున్న 70 మంది ఎస్సీ మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు-సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మూడు నెలల పాటు ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ఆధారంగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు ,సర్టిఫికెట్లను అందజేయడం సంతోషంగా ఉందన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు .ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు . ముఖ్యంగా మహిళల ఆర్థిక అభివృద్ధికి సాధించేందుకు ప్రత్యేక పథకాల ద్వారా ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు .ప్రస్తుత ఆధునిక సమాజంలో ఫ్యాషన్ డిజైనింగ్ రంగంలో విరివిగా ఉపాధి ,స్వయం ఉపాధి మార్గాలు అనేకం ఉన్నాయన్నారు ఆ దిశగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు నూతన ఆలోచనలతో వృద్ధి సాధించాలని కోరారు.గృహిణులుగా ఉన్న మహిళలకు ఇలాంటి శిక్షణ పొంది వారి ఆదాయాన్ని రెట్టింపు చేసుకునే అవకాశం ఉందన్నారు .ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు బీసీ, ఎస్టీ, మైనారిటీకులాల వారి కూడా నిర్వహించి వారి ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ప్రత్యేక దృష్టి సాధిస్తారని ఆయన తెలిపారు. పరిగి నియోజకవర్గం అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పథకాలను సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్, పరిగి , కుల్కచర్ల మార్కెట్ చైర్మన్, పరశురాం రెడ్డి, ఆంజనేయులు, నాయకులు కృష్ణ,మైపాల్ ,సురేశ్ రెడ్డి ,శశికళ,హనుమంతు ,శ్రీనివాస్ స్ఫూర్తి గ్రామీణ అభివృద్ధి సంస్థ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి ,మాణిక్యాల్ ,సాయప్ప ,సునీత ,రాజేశ్వరితదితరులు పాల్గొన్నారు.



మహిళలకు కుట్టుమిషన్ లు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే టి ఆర్ ఆర్.

# “ప్రజలకు భరోసా ఇవ్వగల శక్తి బీజేపీకే ఉంది”

◆ఎంపీ ఈటల
◆ కీసర బీజేపీకి కొత్త అధ్యక్షుడిగా కోల బాలరాజు యాదవ్
◆చీర్యాల మాజీ సర్పంచ్ అశోక్ సహా పలువురు నేతలు బీజేపీలో చేరిక
◆నూతన అధ్యక్షుడికి-పార్టీ లో చేరిన నేతలకు అభినందలు తెలిపిన ఈటల

**కీసర,మేజర్ న్యూస్( మే,10):**

కీసర మండల బీజేపీకి కొత్త సారథిగా కోల బాలరాజు యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. శనివారం ఈ సందర్భంగా బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ అధ్యక్షతన, మాజీ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల విక్రం రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి సమక్షంలో మండల నేతలు, కార్యకర్తలు ఎంపీ ఈటల రాజేందర్ నివాసం (షామీర్‌పేట)కు వెళ్లారు. ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు,నూతనంగా ఎన్నికైన బాలరాజు ను ఈటల అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల మాట్లాడుతూ, “కేసీఆర్ పాలనలో నష్టపోయిన ప్రజలకు భరోసా ఇవ్వగల శక్తి బీజేపీకే ఉంది. బలమైన నాయకత్వంతో మండలాల్లో పార్టీని విస్తరించి, గ్రామ స్థాయిలో ప్రజల్లోకి వెళ్లాలి. ప్రజల ఆశలకు న్యాయం చేయడంలో బీజేపీ ముందుండాలి” అని అన్నారు.

**బలమైన నాయకత్వం బలమైన బీజేపీ**

కొత్తగా నియమితుడైన అధ్యక్షుడు కోల బాలరాజు యాదవ్ మాట్లాడుతూ, “కీసర మండలంలోని ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగురాలి. కార్యకర్తల కృషికి గౌరవం కల్పిస్తూ, పార్టీని నూతన స్థాయికి తీసుకెళ్లేందుకు కట్టుబడి పని చేస్తాను” అని అన్నారు.

**బీజేపీలో చేరిన కొత్త నేతలు**

ఈ కార్యక్రమంలో చీర్యాల మాజీ సర్పంచ్ కోల అశోక్ యాదవ్, బండారి నరసింహ యాదవ్, గూడ నరేష్ గౌడ్, సాయి కుమార్ గౌడ్ తదితరులు బీజేపీలో చేరారు. ఎంపీ ఈటల రాజేందర్ వారి చేతుల మీదుగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో కొత్త నేతల రాకతో స్థానిక బీజేపీకి మరింత బలం చేకూరనుంది.

**ఐక్యత, చురుకుదనంతో ముందుకు**

ఈ కార్యక్రమానికి కీసర మండలంలోని అన్ని గ్రామాల నుంచి సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పార్టీ శ్రేణుల ఐక్యత, చురుకుదనంతో బీజేపీని మండలంలో శక్తివంతంగా నిలబెట్టాలని నాయకులు సంకల్పం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కీసర మండలనుండి సీనియర్ నాయకులు సింగిరెడ్డి వెంకటరెడ్డి , చింతం నాగేష్ , బోడ శ్రీనివాసరావు, దొబ్బల శ్రీశైలం , ఏలూరి సత్యనారాయణ, కోల మహంకాళి, రావుల ముత్యం, కోల మల్లేష్ యాదవ్, ఎల్ఐసి సత్యం, చీర సురేష్,న్యాయవాది వెల్పుల శ్రీనివాస్, రామిడి భూపాల్ రెడ్డి, కె . కృష్ణా రెడ్డి, పొట్ట ఆంజనేయులు, చీర పాపయ్య, తాళ్ల మల్లేష్, గౌర్ల మధు, కోల మహేందర్ యాదవ్, వెంకట్ యాదవ్, పందుగ మురళి, శివశంకర్, గోస్ల శ్రీనివాస్, దుర్గం వేణు, నవీన్ రెడ్డి, రవీందర్, బత్తుల కుమార్, నరసింహ, సురేష్, వంశీ రెడ్డి, బత్తుల ఆంజనేయులు, చందర్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం..

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 10)**



సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద కుటుంబాలకు వరం లాంటిదని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ అన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని బైరం నవీన్ కు రూ.69వేలు విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హత కలిగిన ప్రతి ఒక్క నిరుపేద కుటుంబంలో అనారోగ్యానికి గురైన వ్యక్తులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సలహాదారుడు కదుమూరి రాంరెడ్డి, నాయకులు కంగారి రవి, బుక్క జావీద్, బైరం మహిపాల్, లొద్ద గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**కుసుమ సముద్రంలో..**

అర్హత కలిగిన ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తులకు స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరువతో సీఎం రిలీఫ్ ఫండ్ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కుసుమ సముద్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం గ్రామానికి చెందిన పానగారి అంజిలమ్మ కుటుంబానికి రూ.30 వేలు విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డె రాములు, సతీష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## కీసర మండలంలో గొర్రెల మేకల పెంపకదారుల మహాసభలు

### ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు



**కీసర,మేజర్ న్యూస్ (మే 10):**

కీసర మండల కేంద్రంలోని మల్లన్నగూడ వద్ద గొర్రెల మేకల పెంపకదారుల సంఘం (జీఎంపీఎస్) తొలి మహాసభలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ మహాసభలకు జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి కొమురయ్య, జిల్లా అధ్యక్షుడు మేకల కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. “కాంగ్రెసు పార్టీ ఎన్నికలకు ముందు 2 లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చినా ఇప్పటి వరకు ఈ హామీ అమలు కాలేదని” అన్నారు. పశువైద్యశాలల్లో మందుల కొరత, నట్టల నివారణ మందులు అందకపోవడం, వీధి కుక్కల దాడులతో గొర్రెల మృతి పెరిగినట్లు ఆయన పేర్కొన్నారు.

**ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు**

ఫారెస్ట్ అధికారుల దాడులు పెరిగాయని, రైతు భీమా ఉన్నప్పటికీ మరణించిన గొర్రెల కాపరులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంలేదని ఎక్కలదేవి కొమురయ్య ఆరోపించారు. “పశుసంవర్ధక శాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించకపోవడం వల్ల రైతులకు సమస్యలను తీర్చుకునే అవకాశాలు తగ్గాయి” అని ఆయన పేర్కొన్నారు.

**జీఎంపీఎస్ డిమాండ్లు:**

గొర్రెల పంపిణీకి దళారుల హస్తక్షేపం లేకుండా నగదు బదిలీ, ప్రతి గొర్రెలకు, మేకకు ఉచిత బీమా, సబ్సిడీ ధరకు దాణా సరఫరా, పశు వైద్యశాలల్లో మందులు, వాక్సిన్ల అందుబాటులో ఉండేలా చర్యలు, 50 సంవత్సరాలు దాటిన గొర్రెల కాపరులకు నెలకు రూ.5,000 పింఛన్, 10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఎన్ఎల్ఎం పథకంలో రిజర్వేషన్లు.

**కొత్త మండల కమిటీ ఎన్నిక:**

ఈ మహాసభలో 21 మందితో కూడిన కొత్త మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు: పోచబోయిన శ్రీశైలం ప్రధాన కార్యదర్శి: చీర గోపాల్ ఉపాధ్యక్షులు: చీర పాపయ్య, చీర శ్రీశైలం, రావుల ఆంజనేయులు సహాయ కార్యదర్శులు: పానిగంటి అశోక్, గౌర్ల చిత్తయ్య, బాలబోయిన సత్తయ్య క్యాషియర్: దుర్గం వెంకటేష్ ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ, యాదవ సంఘం అధ్యక్షులు మచ్చని జంగయ్య, సొసైటీ అధ్యక్షులు మచ్చని ఐలయ్య, కీసరగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యుదు రాజు, సొసైటీ ఉపాధ్యక్షులు మచ్చని ఆంజనేయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత ఎస్.కె.ఆర్ తండ్రికి ప్రముఖుల నివాళులు

★పార్టీలకతీతంగా వివిధ మండలాల నుండి తరలివచ్చిన నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 10): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి తండ్రి సూధిని నర్సింహ్మారెడ్డి ఇటీవలే మృతిచెందారు. ఈ మేరకు శనివారం మాడ్గుల వాసవి ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిలతో పాటు కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సూధిని నర్సింహ్మారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మాజీ జడ్‌పిటిసిలు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, పగుడాల రవితేజ, అమనగల్లు మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్, మాజీ ఎంపిటిసిలు కొత్త పాండుగౌడ్, పులికంటి లక్ష్మిలక్ష్మయ్య, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు ఏర్పుల జంగయ్య, పులికంటి లక్ష్మయ్య, గొర్రె రవీందర్‌రెడ్డి, కాట్ల యాదయ్య, అంబల్ల జంగయ్యగౌడ్, అందుగుల జయలక్ష్మిరాజు,కాట్రవత్ స్వప్నసురేష్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, ఏఎమ్‌సి డైరెక్టర్లు పల్లె జంగయ్యగౌడ్, జెల్ల రమేష్‌గౌడ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల మాజీ అధ్యక్షులు దండు శేఖర్‌గౌడ్, కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని శరత్‌రెడ్డి, నేనావత్ బాలునాయక్, గొర్రె రాంరెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, మసున విష్ణునేత, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి, ఆర్కపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ ఏర్పుల యాదయ్య, మాడ్గుల ఈదమ్మ దేవాలయకమిటి సభ్యులు వరికుప్పల సురేష్‌లతో పాటు కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ఏఎమ్‌సి వైస్ చైర్మన్ గూడురు భాస్కర్‌రెడ్డి, మాడ్గుల సింగిల్‌విండో చైర్మన్ సూధిని తిరుమల్‌రెడ్డి, ఆర్కపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు జెల్ల శేఖర్‌గౌడ్, కడ్తాల్ మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ సభ్యులు కసిరెడ్డి రాంరెడ్డి తదితరులు పాల్గొని సూధిని నర్సింహ్మారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సూధిని సునితకొండల్‌రెడ్డి కుటుంబీలను పరామర్శించారు.

# శ్రీరామ కాలనీ రోడ్లకు మహర్ధశ

★బీటీ రోడ్డు పనులను పరిశీలించిన మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ



జల్‌పల్లి, మేజర్‌న్యూస్ ( మే 10):మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సహకారంతో రామ కాలనీ రోడ్లకు మహర్ధశ వచ్చిందని జల్‌పల్లి మున్సిపాలిటీ 18 వార్డు మాజీ కౌన్సిలర్ కె.లక్ష్మీనారాయణ అన్నారు.ఈ మేరకు శనివారం శ్రీరామ కాలనీలో ప్రారంభమైన బీటీ రోడ్డు పనులకు ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీరామ కాలనీ ప్రధాన రోడ్డు పనులకు 50 లక్షల నిధులు మంజూరు కాగా సీసీ రోడ్డు పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయని అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేఎల్‌ఆర్‌తోనే సాధ్యమని, సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో కాలనీ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈసందర్భంగా కాలనీ ప్రజల తరపున కెఎల్‌ఆర్‌కు ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. కార్యక్రమంలో కె.శ్రీకాంత్, జి.శివకుమార్, శ్రీహరి, రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్ధికంగా ఎదగాలి

▶▶ అప్పారెడ్డిపల్లిలో గౌరవరం నాగేశ్వర్‌రెడ్డి, దీపిక దంపతుల కుమార్తే ఎన్‌ఆర్‌ఐ ఆన్యరెడ్డి, ఆమె మిత్రుల ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు అవగాహన కార్యక్రమం

▶▶ మాజీ జడ్‌పిటిసి, కాంగ్రెస్ జిల్లా నేత గౌరవరం ప్రభాకర్‌రెడ్డితో కలిసి మహిళలకు ప్రణాళికతో కూడిన పొదుపు,వడ్డీలేని బ్యాంకు రుణాలపై మహిళా గ్రూపులకు వివరించిన ఎన్‌ఆర్‌ఐలు

▶▶ మహిళలంతా అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్ధికంగా ఎదగాలి : మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి







మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 10): ఇంటికి దీపం ఇల్లాలని, మహిళలంతా ఆర్థికంగా ఎదిగి కుటుంబాలను చక్కదిద్దుకోవాలని అమెరికా పౌరసత్వం కలిగి భారత్‌లో విద్యాభ్యాసం చేస్తున్న మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గౌరవరం నాగేశ్వర్‌రెడ్డి, దీపికరెడ్డి దంపతుల కుమార్తే గౌరవరం ఆన్యరెడ్డి కోరారు. మహిళా చైతన్యం, వారి అభ్యున్నతికి పాటుపడాలన్న సంకల్పంతో " ఫైనాన్స్ ఫర్ హర్ " అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటుచేసి తెలంగాణవ్యాప్తంగా మహిళలకు పొదుపు, వడ్డీలేని బ్యాంకుల రుణాల సద్వినీయోగంతో పాటు మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మాడ్గుల మాజీ జడ్‌పిటిసి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి నివాసం ఎదుట శనివారం ఫైనాన్స్ ఫర్ హర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయకసంఘాల సభ్యురాండ్లు, మహిళలకు ఆర్థిక వృద్ధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు గౌరవరం ఆన్యరెడ్డి, ఆమె మిత్రులు ఒజాస్ చక్రవధనల, యశిత చెరెడ్డిలు హాజరై మహిళలకు బ్యాంకుల నుండి వడ్డీలేని రుణం పొందడం, పొదుపు, లఘు, కుటీర పారిశ్రామికరంగంలో రాణించేందుకు అవసరమైన వివరాలను క్షుణ్ణంగా వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రణాళికబద్దంగా ముందుకు సాగి మహిళలు చిన్నతరహా పొదుపుతో పాటు మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలను సద్వినీయోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అనంతరం మాడ్గుల మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అందివచ్చిన అవకాశాలను సద్వినీయోగం చేసుకొని మహిళలు ఆర్థిక, విద్య, ఉద్యోగ, సామాజికరంగాల్లో మరింత ఎదగాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాభ్యుధయానికి పెద్దపీట వేస్తూ ఇందిరా మహిళాశక్తి మిషన్ పాలసీతో 21వేల కోట్ల రూపాయల నిధులు వడ్డీలేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తుతో పాటు మహి ళా స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. అంతేగాకుండ రాజీవ్ ఆరోగ్యశ్రీ , ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసంతో పాటు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫి, రైతుభరోసా, సన్న ఒడ్లకు 500 రూపాయల బోనస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, వ్యవసాయరంగానికి ఉచిత విద్యుత్తు వంటి బృహత్తర పథకాలు అమలుచేస్తున్న ఘనత తెలంగాణ ప్రజాప్రభుత్వానిదన్నారు. అదేవిధంగా గతంలో ఏ ప్రభుత్వం సాహసించని ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పరిష్కరించి కేంద్రానికి పంపిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసిలకు 42శాతం రిజర్వేషన్, కులగణన,బిపిఎల్‌కు దిగువన ఉన్న కుటుంబాలన్నింటిని ఉచితంగా సన్నబియ్యం పంపిణీ వంటి చారిత్మాక నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వహాయంలో తీసుకోవడం జరిగిందని మాజీ జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి వివరించారు. అప్పారెడ్డిపల్లి గ్రామంలో మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన తన సోదరుడి కుమార్తె గౌరవరం ఆన్యరెడ్డి, ఆమె మిత్రులను ఆయన అభినందించారు. అనంతరం గ్రామ మహిళలు, స్వయం సహాయకసంఘాల సభ్యురాండ్లకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ జడ్‌పిటిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆన్యరెడ్డి తల్లిదండ్రులు గౌరవరం నాగేశ్వర్‌రెడ్డి, దీపికరెడ్డితో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లేటి యాదయ్య, కాస సత్యనారాయణ, ఉడుతల వెంకటయ్యగౌడ్, కాస వెంకటేష్ కురుమ, కాట్రావత్ సురేష్‌నాయక్, రఘునాయక్ పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 10): షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జన్మదిన వేడుకలను శనివారం నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ప్రార్ధనా మందిరాలు, దేవాలయాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో బాగంగానే యువనాయకుడు వై మురళియాదవ్ కార్యకర్తలతో కలసి పేదలకు అన్న, వస్త్ర దానాలు చేశారు. పట్టణంలోని రెడ్‌రోజ్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రారంభించారు. పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన రక్తదాన శిభిర కార్యక్రమంలో స్వచ్ఛందంగా 146 మంది యువకులు రక్తం దానం చేశారు. భారత్ పాక్ యుద్ధ నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయిన వీరజవాన్‌లకు వారు నివాళుర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ దేశ సైనికులు యుద్దంలో పోరాడి తీవ్ర గాయాలవడమే గాక ప్రాణాలు కోల్పోతున్నారని, వారికి అండగా తమ వంతుగా రక్తాన్ని దానం చేసేందుకు యువత ముందుకు రావాలన్నారు. షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# 20న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** చందన్ వెల్లి పారిశ్రామిక ప్రాంతంలో వలస కార్మికుల యొక్క శ్రమను పరిశ్రమల యాజమాన్యాలు దోచుకుం టున్నా యని కార్మిక శాఖ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని 44 కార్మిక చట్టాలను పునరుద్ధ రించాలని అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ ఫలితంగా ఎనిమిది గంటల పని విధానం పోయి 12 గంటలకు పెరిగిందని అతి తక్కువ వేతనంతో వలస కార్మికులతో చందన్ వెల్లి పరిశ్రమల యాజమాన్యాలు వలస కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని అనేక ప్రమాదాలు జరిగిన పట్టించుకునే నాధుడు లేకుండా పోయాడని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మే 20న దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర కార్మిక సం ఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు బ్యాంకు ఉద్యోగులు అందరూ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చారని ఆ సమ్మెను చందనవెల్లి పారిశ్రామిక ప్రాంతంలో విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో చందన్ వెల్లి క్లస్టర్ సిఐటియు నాయకులు పింటూ దాసు గుప్తా కుమార్ యాదవ్, ప్రకాష్, విక్రమ్, మోసం ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన వరి కొనుగోలు కేంద్రం

**◆ రోజులు గడిచిన తూకం కాని వరి ధాన్యం**

**◆ ఇంకెన్నాళ్లకు మా వరి ధాన్యం కొంటారు రైతులు ఆవేదన**



**బషీరాబాద్ మెజర్ న్యూస్ మే 10):** బషీరాబాద్ మండల కేంద్రంలో నావంద్గి మైల్వార్, దామర్చెడ్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రలలో వడ్లు కొనడం లేదని, నావంద్గి వరి కొనుగోలు కేంద్రం మే 5 వ తేదీన పాలకవర్గ సభ్యులతో కలిసి చైర్మన్,వైస్ చైర్మన్,సీఈఓ ప్రారంభించారు. అప్పటి నుండి ఇప్పటివరకు రైతు పండించిన వరి ధాన్యాన్ని తూకం వేయడం లేదు,బార్దాని ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంలో రైతులు మాట్లాడుతూ అకాల వర్షానికి వరి ధాన్యం తడిస్తే బాధ్యులు ఎవరని,గత పది రోజుల నుండి సెంటర్ ముందు వడ్లు కుప్పలు పోసిన పట్టించుకునే నాధుడు లేరని, సుమారు 3000 వేయిల బస్తాల పైగా వరి ధాన్యం సెంటర్ వద్దకు వచ్చిన అధికారులకు పట్టింపు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సీఈఓ వెంకటయ్య వివరణ**

నావంద్గి వరి కొనుగోలు కేంద్రంలో లేబర్ లేకపోవడంతో ధాన్యమును తూకం వేయడం లేదని,లేబర్ కోసం ముందుగానే 60 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా లేబర్ కు పంపించడం జరిగింది.లేబర్ తో చరవాణి లో మాట్లాడితే సోమవారం వస్తామని చెప్పారు.లేబర్ వచ్చిన వెంటనే బార్దాని ఇచ్చి తూకాలు ప్రారంభిస్తామని, రైతులు ఆధైర్య పడవద్దని ప్రతి గింజను కొంటామని సీఈవో వెంకటయ్య తెలిపారు.

# సైనిక కుటుంబాలకు అండగా ఉందాం...

**◆ ఎమ్మెల్యే డాక్టర్ టి. రాంమోహన్ రెడ్డి...**



సైనికుడు మురళి నాయక్ కు నివాళ్ళు అర్పిస్తున్న ఎమ్మెల్యే టి ఆర్ ఆర్.

**పరిగి. మేజర్ న్యూస్ (ఏప్రిల్ 10).** సైనిక కుటుంబాలకు అండగా ఉందామని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాంమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో) భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో మరణించిన సైనికుడు మురళి నాయక్ కు శనివారం పరిగి ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి ఆర్ ఆర్ మాట్లాడుతూ... సైనిక కుటుంబాలకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో సైనిక డిఫెన్స్ నిధికి ఒక నెల జీతాన్ని విరాళంగా ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. నేవీ రాడార్ పరిగి నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం గర్వంగా ఉందన్నారు. సైనికులు మద్దతుగా నిలిచేందుకు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఎస్సై సంతోష్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

# కోనేరులో పూడికతీత పనులు ప్రారంభం..

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 10)**

కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల శ్రీ పాంబండ రామలింగేశ్వర దేవస్థానంలోఉన్న సిద్ధి రామయ్య ఆలయం ఎదుట ఉన్న కోనేరులో శనివారం పూడికతీత పనులు ప్రారంభించారు. కొన్నేళ్లుగా మట్టితో నిండిపోవడంతో పాలకమండలి సభ్యులు కోనేరు పూడికతీతకు నిర్ణయించి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పాంబండ దేవస్థానం ఆలయ ప్రతిష్టను పెంపొందించేందుకు నిర్విరామంగా కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



పూడికతీత పనులు పరిశీలిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ అంటే

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

**◆ డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసాని భీంరెడ్డి**

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 10)**



నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి పేర్కొన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని రాంపూర్ లో చెంచు రాములు మరణించడంతో స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి తను అందుబాటులో లేకపోవడంతో తన అనుచరుల ద్వారా అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపత్కాలంలో ఉన్న వారిని ఆదుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముకుందాపూర్ గ్రామంలో ముమ్మరంగా వరిధాన్యం కొనుగోళ్లు

**◆ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**◆ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



**యాలాల మేజర్ న్యూస్ :(మే10)**

మండలం పరిధిలోని ముకుందాపూర్ గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఎక్కడ అనే శీర్షిక ప్రచురితం అయిన వార్తకు స్పందించి జిల్లా అదనపు కలెక్టర్ వికారాబాద్ జిల్లా అధికారులతో కలసి యాలాల్ మండలంలోని ముకుందాపూర్ ఐకెపి సెంటర్ ని సందర్శించి అక్కడ విషయాలను తెలుసుకోవడం జరిగింది.ఐకెపి సెంటర్ కి ఇప్పటివరకు 5500 గన్ని బ్యాగ్ లు సరఫరా చేయటం జరిగింది ప్రస్తుతము 4300 గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నవని తెలియజేస్తున్నాము.ఇప్పటివరకు 48.000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యంను సేకరించి రైస్ మిల్లుస్ కి తరలించారు,ఇప్పటివరకు మన జిల్లాలో 13,745 మెట్రిక్ టన్నుల వరి ధాన్యమును కొనుగోలు చేసి టాకింగ్ చేసిన రైస్ మిల్లులకు వరి ధాన్యంను తరలించడం జరిగిందని అన్నారు, రైతుల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యమునకు సుమారుగా 12.71 కోట్ల రూపాయలు ఇప్పటికే రైతుల ఖాతాలో వేయటం జరిగిందని తెలియజేస్తున్నాము.10.5 2025 తేదీన నమస్తే తెలంగాణ న్యూస్ పేపర్ నందు కొనుగోలు కేంద్రాలు ఎక్కడ అనే శీర్షిక అవాస్తవమని తెలియజేస్తున్నాము,ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు సువర్ణ కార్యదర్శి కవిత కోశాధికారి నిలబాయి తదితరులు ఉన్నారు,



# నేటి నుంచి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు.....

**◆ ఎమ్మెల్యే టిఆర్ఆర్ సహకారంతో అభివృద్ధి పనులు**

**◆ భక్తులు స్వామి వారి కల్యాణంలో పాల్గొనాలి**

**◆ మాజీ సర్పంచ్,డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య**

**పూడుర్ ,మేజర్ న్యూస్ (మే 10):**

భక్తులు,యోగానంద శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జాతర ఉత్సవాలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని మాజీ సర్పంచ్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని రాకంచెర్ల జాతర ఉత్సవాల్లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ఆలయ ప్రాంగణంలో సిసి రోడ్డు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవతో పురాతన ఆలయ నిర్మాణానికి పనులు చేపట్టినట్లు తెలిపారు.400 ఏళ్ల చరిత్ర,రాకంచెర్ల కీర్తనలు ఈ ప్రాంతంలో ఎంతో ప్రసిద్ధి చెందాయని అన్నారు.భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారి కల్యాణంలో పాల్గొనాలని సూచించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ప్రత్యేక పూజలు పాల్గొనాలని కోరారు.



# అమ్మ ఇచ్చిన రెండో జీవితం..

- ఏఐఎన్‌యూలో విభిన్నంగా మాతృదినోత్సవం..
- కిడ్నీలు దానం చేసిన తల్లులకు ఘనంగా సత్కారం







హైదరాబాద్,మేజర్ న్యూస్: అమ్మ అంటేనే త్యాగానికి, అంతులేని ప్రేమకు మరోపేరు. అలా త్యాగం చేసి.. తమ కిడ్నీలను తమ పిల్లలకు దానం చేసిన కొంతమంది తల్లులను ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ)లో మాతృదినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు. అమ్మ ఇచ్చిన రెండో జీవితం పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఒకసారి కాకుండా,రెండోసారి పిల్లలకు జన్మనిచ్చిన తల్లులను గౌరవించారు.మాతృదినోత్సవాన్ని ఏఐఎన్‌యూ ఈ సంవత్సరం మరింత పవిత్రంగా చేసింది. తమ పిల్లల జీవితాలు కాపాడేందుకు తమకిడ్నీలు దానం చేసిన తల్లుల గాథలను ఆస్పత్రి ద్వారా అందరికీ పంచింది.ఈ కార్యక్రమం లో వైద్యులు, రోగులు, వారి కుటుంబసభ్యులు అందరూ కలిసి పాల్గొన్నారు. కిడ్నీ మార్పిడి తర్వాత పూర్తిగా కోలుకున్న గ్రహీతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐఎన్‌యూ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ సి.మల్లికార్జున మాట్లాడుతూ, "అవయవదానం అనేది ఒక వ్యక్తి వేరేవారికి చేయగలిగిన అతి గొప్పదానం. అది నిస్వార్థగుణానికి తార్కాణం. ఈ తల్లులు కేవలం పిల్లలను కని, పెంచడమే కాదు..వాళ్లకు రెండోసారి జీవితం ఇచ్చారు.ఈ అద్భుతమైన త్యాగ మూర్తులను మనం సన్మానించుకుంటున్నాం. ఇలాంటి అవయవదానాల్లో, తల్లి నుంచి వచ్చినప్పుడు కిడ్నీలు ఎక్కువకాలం పనిచేస్తాయి. బాగా సన్నిహితుల నుంచి రావడంతో శరీరం వాటిని తిరస్కరించే అవకాశాలు తక్కువ. రోగులు త్వరగా కోలుకుని, తమ పనులు చేసుకోగలరని చెప్పారు. డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,మాతృదినోత్సవం రోజున ప్రపంచ వ్యాప్తంగా తల్లులను గౌరవించుకుంటారు. సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్ పి.ఎస్. వలీ మాట్లాడుతూ, తమపిల్లల పట్ల అపార ప్రేమాభిమానాలు చూపించడంతో పాటు, వారికి.. వారి కుటుంబాలకు బంగారు భవిష్యత్తును వీరు అందించారు. వారి త్యాగం తల్లీబిడ్డల మధ్య ఉండే అపురూపమైన బంధానికి, ప్రేమకు ఉండే శక్తికి ఒక నిదర్శనం. వారి అసాధారణ బలం, నిబద్ధతను ఎంతగానో కొనియాడుతున్నాం" అని తెలిపారు. పిల్లలకు కిడ్నీలు దానం చేయడంలో తల్లులే ముందు ఉంటున్నారు.పిల్లల కిడ్నీమార్పిడి కేసులలోనూ ఇదే ఎక్కువగా కనిపిస్తోంది. పిల్లలకు, తల్లులకు రోగనిరోధకశక్తి పరంగా ఉండే సానుకూలత, సంరక్షణ బాధ్యతలు, పిల్లల కోసం ఏమైనా చేయడానికి సిద్ధపడే భావోద్వేగం.. వీటన్నింటి వల్ల తల్లులు ఇవ్వడమే మంచిది. ఏఐఎన్‌యూలో జరిగే కిడ్నీ మార్పిడుల్లో మూడోవంతు దాతలు తల్లులే అవుతున్నారు. ఈ సంబరాల్లో ఏఐఎన్‌యూ వైద్య నిపుణులు – సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ (బంజారాహిల్స్) డాక్టర్ శ్రీకాంత్ గుండ్లపల్లి, సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ (బంజారాహిల్స్) డాక్టర్ సుజీత్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ (హైటెక్ సిటీ) డాక్టర్ క్రాంతికుమార్, కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ (దిల్‌సుఖ్‌నగర్) డాక్టర్ అనూష గుడిపాటి పాల్గొన్నారు.

## తారకరామారావు నగర్‌లో కాంగ్రెస్ నాయకుల పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు శనివారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలో తారక రామారావు నగర్ లో పర్యటించి, సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకు లు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిట్ల శ్రీని వాస్, గుండా నిరంజన్, పిట్ల నాగరాజు, వినాయక్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ యూసు ఫ్, పంజా శ్రీని వాస్ యాదవ్, ఆగమయ్య ,అర్వరాజు, ఆశ, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ వంశీ నేత ,చైనా రాణి, ప్రతాప్, నరసింహగౌడ్, బషీర్, హనుమంతు, వెంక టేష్ గౌడ్, సతీష్, సిహెచ్ యాదగిరి, నయీ మ్, చంద్రకాంత్, రమణమూర్తి, సిహెచ్ యాదగిరి, ఎండి అంకుష్, మధు, మహమ్మద్ అక్బర్, లక్ష్మి, శ్రీనివాస్ గౌడ్, కుమార్ పాల్గొన్నారు.

## పివి రావుకు మాల మహానాడు ఘన నివాళి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మాల మహానాడు వ్యవస్థాపకులు పివి రావు 73వ జయంతి వేడుకలను హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనం లో ఘనంగా నిర్వహించారు. శనివారం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి సేవలను గుర్తు చేసుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లా అమలాపురంలో పుట్టిన, నాటి సమైక్యాంధ్రప్రదేశ్ లో బలహీన వర్గాల కోసం గొంతై నిలిచాడని అన్నారు. గ్రూప్ వన్ ఆఫీసర్ అయిన మాల మహానాడు నేతగా తన వానిని వినిపించాడని చెప్పారు. బడుగులు ప్రత్యేక శక్తిగా ఎదగాలని ఆకాంక్షించాడన్నారు. నైతిక విలువలతో కూడిన పోరాటాలు సాగాలని కోరాడన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా ఆయన ఆధ్వ ర్యంలో మాల మహానాడు పనిచేస్తుందని తెలిపారు. పివి రావు చనిపోలేదని మనందరిలో బ్రతికే ఉన్నాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు పండ్లను పంపిణీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ నూతన అధ్యక్షుడిగా గిరిజా శంకరన్ ను నియమిస్తున్నట్లు జాతీయ అధ్యక్షుడు ప్రకటించారు. ఈ కార్య క్రమంలో అంబేద్కర్ సేన జాతీయ అధ్యక్షుడు శ్రీధర్ రావు ,రాష్ట్ర అధ్యక్షుడు తాలూకా రాజేష్, తలారి సురేష్ ,వీరన్న , శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం ఖూనీ అయింది..

### ఆంధ్రప్రదేశ్ సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంట్లో పోలీసులు చేయడం ఖండించిన కూకట్ పల్లి జర్నలిస్టులు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఎలాంటి నోటీసులు లేకుండా "సాక్షి" దినపత్రిక ఎడిటర్ ఆర్. ధనుంజయ్ రెడ్డి ఇంటికి వెళ్లి సోదాలు చేయడాన్ని తెలంగాణ జర్నలిస్టుల సంఘం నాయకులు ఖండించారు. కెపిహెచ్బి కాలనీలోని మహాత్మ గాంధీ విగ్రహం వద్ద శనివారం జర్నలిస్ట్ సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, అందుకు సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై అక్రమ సోధాలు చేయడమే అని అన్నారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించకుండా ప్రభుత్వాలే బాధ్యతగా ఉండాలని, కక్షపూరితంగా దాడి చేయడం సరికాదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం తీరుకు ప్రజలను, జర్నలిస్ట్ లను చైతన్యపరిచి మరో ఉద్యమం చేసి జర్నలిస్టుల సంఘాల హక్కులను కాపాడుకుంటామని ఐ జేయు నాయకుడు, ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్యా వెంకట్ అన్నారు.

ప్రశ్నించే గొంతును నొక్కి పెట్టేస్తారా..? ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతును నొక్కి పెట్టేస్తారా అని సాక్షి దినపత్రిక కూకట్ పల్లి జోన్ ఇంచార్జీ పరమేశ అన్నారు. ఇసుక, లిక్కర్, మైనింగ్, స్కాం లు, రైతులకు మద్దతు ధర కల్పించకపోవడం ఇలా ప్రభుత్వ వరుస వైఫల్యాలను ఎండగడుతున్న సాక్షి గొంతు నొక్కాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి నోటీసులు లేకుండా పోలీసులు ఇంట్లోకి చొరబడి సోదాలు చేయడం, భయపెట్టడం సాక్షి గొంతు నొక్కే ప్రయత్నం అని అన్నారు. రాజకీయ కక్ష



సాధింపు లో జర్నలిస్టుల ఇంటిపై దాడిని ఖండిస్తున్నాం. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు అందరికీ ఉందని దానిని నొక్కిపెట్టకూడదని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా జర్నలిస్టుల ఇంటిపై పోలీసులు వెళ్లడం ఖండిస్తున్నామని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని, లేదంటే విద్యార్థి సంఘాలు ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు ఆర్ కె. దయ సాగర్, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాణిక్ రెడ్డి, రాహుల్, నాగరాజు, ప్రవీణ్, జై కుమార్ , సాగర్ రెడ్డి, రాము, నవీన్, రమేష్, రాకేష్, కుల్ల రాజు, నరసింహ రావు, వెంకటేష్, రామారావు, హరి కృష్ణ, మారుతి సాగర్, పలు పార్టీ ల నాయకులు ఐస్ క్రీమ్ వెంకట్ రెడ్డి, శివా రెడ్డి, జొన్నల శ్రీనివాస్ రెడ్డి, వెంకటస్వామి రెడ్డి, విద్యార్థి సంఘాల నాయకులు దిలీఫ్, అశోక్ గౌడ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## దేశ భద్రతకు సైనిక సహాయ నిధికి
## 10 లక్షలు ప్రకటించిన ఎమ్మెల్యే కుమార్తె - కుమారుడు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పాకిస్థాన్ పై భారత్ చేస్తున్న ధర్మ యుద్ధానికి మద్దతు తెలుపుతూ సైనికులకు అండగా ఉండేందుకు తమ వంతు సహాయంగా 10 లక్షలు రూపాయలను సైనిక సంక్షేమానికి అందిస్తున్నట్లు కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుమార్తె మాధవరం శ్రీలత, కుమారుడు మాధవరం సందీప్ రావులు ప్రకటించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కుటుంబాలను, బంధాలను బంధుత్వాలను త్యాగం చేసి మనల్ని రక్షిస్తున్న సైనికులకు మనం ఎంత ఇచ్చినా రుణం తీర్చుకోలేమని అన్నారు.. ఈ సమయంలో దేశ ప్రతి పౌరుడు కూడా సైనికులకు ..దేశానికి అండగా నిలవాల్సిన సమయం అని.. అందుకే తమ వంతుగా సైనిక సంక్షేమ నిధికి, ప్రధాన మంత్రి సహాయ నిధికి 10 లక్షల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు... ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవ్వాలని ఉగ్రవాద రూపు రేఖలు సమసిపోయి.. దేశం సుభిక్షంగా శాంతిగా ఉండాలని కోరుకుంటున్నామని వారు అన్నారు.

# మున్నూరుకాపులే అత్యధికంగా నష్టపోయిన బీసీ కులం : డాక్టర్ కొండా దేవయ్య పటేల్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: రాష్ట్రంలో బీసీ కులాల్లో అత్యధికంగా నష్టపోయిన కులం మున్నూరుకాపులేనని తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ వ్యాఖ్యానించారు. 'ఒకే కులం – ఒకే సంఘం' నినాదంతో శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జిల్లా, రాష్ట్ర కమిటీ సభ్యులతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.

రాష్ట్ర జనాభాలో 40 లక్షల మందికి పైగా ఉన్న మున్నూరుకాపులను కుల గణనలో ఐదో స్థానానికి పడవేసిన తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. 1931లో జరిగిన కుల గణనలో మున్నూరుకాపులే అధికంగా ఉన్నారని, తాజా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుల గణనలో వారి శాతం కేవలం మూడు శాతంగా చూపించడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు.ప్రస్తుతం బీసీ కులాలకు బడ్జెట్‌లో కోట్లాది రూపాయలు కేటాయించినా మున్నూరుకాపులకు మాత్రం ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని ధ్వజమెత్తారు. మున్నూరుకాపు కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ భవనాలు, వాటి కోసం భూముల కేటాయింపుపైనా ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరమన్నారు."మూడేళ్లుగా మా పదవీకాలంలో మున్నూరుకాపుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశాం. కార్పొరేషన్, ప్రత్యేక నిధుల కోసం గత ప్రభుత్వాలతో పాటు ప్రస్తుత ప్రభుత్వాన్ని కూడా నిరంతరం కోరుతూ వచ్చాం," అని తెలిపారు. త్వరలో నూతన రాష్ట్ర కమిటీకి ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించిన దేవయ్య పటేల్, "తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలన్న అభిప్రాయానికి తాను వ్యతిరేకం. గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఓట్ల ద్వారా పారదర్శక ఎన్నికలు నిర్వహిస్తాం," అన్నారు.ఈ సందర్భంగా అమెరికాలో గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 30, 31 తేదీల్లో జరగనున్న మహాసభ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు.సమావేశం అనంతరం పహెల్ గావ్ ఉగ్ర దాడి లో అమరులైన వారికీ ఈ సందర్భంగా నివాళులు అర్పించారు.ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు ఆర్వీ మహేందర్ కుమార్, గ్లోబల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు రజినీకాంత్, రాష్ట్ర కమిటీ సభ్యులు బొరిగం రాజారాం, ఆది కోటేశ్వర్ రావు, బట్టి ఉదయ్, యాదగిరి, వల్లాల ప్రసాద్ రావు, భాస్కర్ల రాజేశ్, బొమ్మ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### నాయబ్రాహ్మణులకు ఇఎస్ఐ కార్డుల అందజేసిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



కాప్రా, మేజర్ న్యూస్: అర్హులైన ప్రతి ఒక్కరూ ఇఎస్ఐ లో మెడికల్ ఇన్సూరెన్స్ తీసుకోవాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. శనివారం కుషాయిగూడ నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులకు మంజూరైన ఇఎస్ఐ కార్డులను కార్పొరేటర్ చేతులు మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మధు కుంట్ల వినోద్ నాయి, ప్రధాన కార్యదర్శి శివకుమార్, ట్రెజరర్ రాజు, ఏఎంసి డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, సంఘం నాయకులు జంపాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### భారత రక్షణ శాఖకు ప్రతి పౌరుడు విధిగా

# విరాళాలు అందించాలి

⇨ భారత రక్షణ వ్యవస్థకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విరాళాలు ప్రకటించడం శుభ పరిణామం

⇨తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదర్శంగా తీసుకుని రక్షణ శాఖకు నిధులు కేటాయించాలి

⇨ భారత ప్రతిష్టను మరింతల పెంపొందించేలా ప్రతి పౌరుడు కంకణబద్ధుడై ఉండాలి

⇨కాల్పుల విరమణకు ఇరుదేశాలు కుదుర్చుకున్న ఒప్పందం



**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 10) :** పహల్గాం దాడిలో భారతీయులు అన్యాయంగా పొట్టన పెట్టుకున్న పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులను అరికట్టడానికి భారత ప్రభుత్వం అన్ని రకాల చర్యలను తీసుకుంటుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. దీనికి ప్రధాన కారణం పాక్ ప్రభుత్వం కవ్వింపు చర్యలకు ఎన్ని రకాలుగా దురాక్రమణలకు పాల్పడుతున్న సమర్థవంతంగా తిప్పికొడుతూ పాక్ రక్షణ వ్యవస్థను ధ్వంసం చేసిన ఘనత భారత ప్రభుత్వానిదే. పహల్గాం దాడుల నేపథ్యంలో భారత ప్రభుత్వం పాకిస్తాన్ మీద ఉగ్రవాద స్థావరాలపైనే దాడులు చేసిందే తప్ప పౌరులపై ఎలాంటి దాడులు చేయలేదు. కానీ పాకిస్తాన్ మాత్రం కావాలని భారతదేశంలోని జైసల్మేర్, రాజస్థాన్, జమ్మూ కాశ్మీర్, చండీగఢ్, పంజాబ్ నియంత్రణ రేఖల వెంబడి కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న భారత ప్రభుత్వం మాత్రం రక్షణ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహిస్తూ భారత పౌరులకు ధన,మాన,ప్రాణాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటూనే పాకిస్తాన్ పై దీటుగా యుద్ధం చేయడం భారత ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు ప్రతి భారతీయ పౌరుడు సంతృప్తి చెందుతున్నారు. భారత ప్రభుత్వం గతంలో కంటే భిన్నంగా మొదట ప్రభుత్వానికి సింధు నది జలాల ఒప్పందాలను కాదని నది జలాలను అరికట్టడంతో పాకిస్తాన్ ప్రభుత్వం నీళ్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అక్కడి ప్రజలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. భారత ప్రభుత్వం ఇప్పటిదాకా ఒక లెక్క ఇప్పటినుంచి ఇంకో లెక్క అన్న విధంగా గతంలో కంటే భిన్నంగా పూర్తిగా సమర్థవంతంగా పాక్ ప్రభుత్వంపై దురాక్రమణను అడ్డుకుంటూనే పాక్ ప్రభుత్వాన్ని ఇతర దేశాల ముందు దోషిగా నిలబెడుతూ భారత్ తీసుకున్న అన్ని చర్యలు సమంజసమే అని అగ్రరాజ్యంతో పాటు రష్యా, మరిన్ని దేశాలు భారత ప్రభుత్వానికి సంఘీభావం తెలపడం శుభ పరిణామం. ఇదిలా ఉండగా భారత ప్రభుత్వం త్వరలో ఆర్థిక రంగంలో పరిపూర్ణమైన వృద్ధిని సాధిస్తుందన్న అనేక ప్రగతి నివేదికల ఆధారంగా కేవలం చైనా ప్రభుత్వం యొక్క ధమను నీతి వల్ల పాక్ ప్రభుత్వం భారతదేశంపై ఇలా ప్రతిసారి ఉగ్రదాడులకు పాల్పడుతూ భారతదేశ సార్వభౌమత్వానికి ఆటంకం కలిగిస్తూ దుశ్చర్యలకు పాల్పడుతుంది. కానీ ఈ క్రమంలో మోడీ ప్రభుత్వం మాత్రం తీసుకుంటున్న చర్యల పట్ల ప్రతి పౌరుడు సంతోషం వ్యక్తం చేస్తున్నాడు. అంతేకాకుండా భారత ప్రభుత్వ శక్తి సామర్థ్యాలను యుద్ధరంగంలో మొదటిసారిగా ప్రపంచ దేశాలు మన రక్షణ వ్యవస్థ తీసుకుంటున్న చర్యలను చూసి కంగారు పడుతున్నారు. ఉగ్రవాదులకు వెన్నులో వణుకు వచ్చేలా భారత ప్రభుత్వం సమర్థవంతంగా అన్ని చర్యలు తీసుకుంటున్న క్రమంలో భారతీయ ప్రతి పౌరుడు విధిగా తమ తమ హక్కుగా భావించి రక్షణ శాఖకు విరివిరిగా విరాళాలు అందించి రక్షణ శాఖ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని తద్వారా ప్రతి భారతీయుడు కలలు కన్నా భారతదేశం అగ్ర రాజ్యాలకు తీసిపోదు అన్న చందంగా భారత ప్రభుత్వం నిలబడుతుందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అందుకొరకు ప్రజలు విరాళాలు అందించాలని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**కాల్పుల విరమణకు ఇరుదేశాలు కుదుర్చుకున్న ఒప్పందం :**

విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రం మిశ్రీ శనివారం కీలక ప్రకటన చేశారు. ఈ కాల్పుల విరమణ ఒప్పందం శనివారం సాయంత్రం ఐదు గంటల నుంచి భారత్, పాక్ ప్రభుత్వలకు సైతం వర్తిస్తుందని తెలియజేశారు. ఈ కాల్పుల విరమణ గగనతలంలో, సముద్ర జలాలలో, భూభాగంపై అన్ని రకాల మిలటరీ ఆపరేషన్స్ నిలిపివేస్తున్నామని ప్రకటన విడుదల చేశారు. అలాగే ఈనెల 12వ తేదీన పాకిస్తాన్ ప్రభుత్వంతో చర్చ సైతం కొనసాగుతాయని తెలియజేశారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి....

⇨10లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సత్కారం

⇨విస్డం హై స్కూల్ కరెస్పాండెంట్ గౌస్ పటేల్

**పూడూర్ ,మేజర్ న్యూస్ (మే 10):** చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని విస్డం హై స్కూల్ కరస్పాండెంట్ గౌస్ పటేల్,అడ్వకేట్ మహమ్మద్ రఫీ అన్నారు.శనివారం మండల పరిధిలోని మన్నెగూడ విస్డం హైస్కూల్లో ఎస్ఎస్సి లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు శాలువా పూలమానులతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంతా విద్యార్థులకు చక్కటి విద్యా బోధన అందిస్తున్న విస్డం అధ్యాపక బృందాన్ని అభినందించారు.పది ఫలితాలలో 547 మార్కులతో ప్రథమ స్థానంలో చైతన, 544 మార్కుల తో నిత్య స్థానంలో సాఫియా హుస్సేని,536 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన అక్షయలను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తల్లిదండ్రులు అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి, డైరెక్టర్లు ఎమ్మెల్యే కార్యం వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నేటి నుండి ప్రారంభిక వర్గ ప్రారంభం

⇨ఖండ కార్య వ్యవహారక్ కంకంటి ఆంజనేయులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 10)** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో నేటి నుండి కుల్కచర్ల మండల కేంద్రంలోని వివేకానంద కళాశాల ఆవరణలో ప్రారంభిక వర్గ మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు ఖండ కార్యవాహ కంకంటి ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 15 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయసుగల ఎవరైనా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రారంభిక వర్గ ద్వారా దేశభక్తి, జాతీయ భావాలు, వ్యక్తిత్వ నిర్మాణం కు సంబంధించి అనేక విషయాలు తెలుసుకోవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రోడ్డు విస్తరణకు రూ.45 కోట్లు మంజూరు



**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 10):** కొడంగల్ మున్సిపాలిటీలో రోడ్డు విస్తరణ పనులకు రూ.45 కోట్లు మంజూరైనట్లు ఆర్ అండ్ బీ శాఖ ఏఈ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శనివారం కొడంగల్ పట్టణంలో రోడ్డు విస్తరణ కు మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. తాండూర్-మహబూబ్ నగర్ రోడ్డును 100 ఫీట్ల వెడల్పుతో నాలుగు లైన్ లుగా విస్తరించి డివైడర్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

⇨వాహనాలు తనిఖీ చేసిన తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి

⇨పోలీసులు విస్తృత తనిఖీలు



**యాలాల మేజర్ న్యూస్:(మే10)** పోలీసు సాధారణ తనిఖీలలో భాగంగా లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో వాహనను ఆకస్మికంగా తనిఖీలు చేశారు,ఈ సందర్భంగా డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ... వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి ,వెహికల్ కి నంబర్ ప్లేట్ తప్పకుండా ఉండాలి,లైసెన్స్ అనేది ఉండాలి మద్యం త్రాగి వాహనాలునడపొద్దు, ఇన్సూరెన్స్ అనేది కూడా కచ్చితంగా వాహనాలకు ఉంచు కోవాలని ,త్రిపుల్ రైడింగ్ చేయవద్దని ,కార్లు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని ,అతివేగంతో కూడా వాహనాలు నడపవద్దని ,వాహనదారులకు సూచనలు చేశారు,ఈ కార్యక్రమంలో వాహనాల తనిఖీలో యాలాల ఎస్ఐ గిరి ప్రొబేషనరీ ఎస్సై వినోద్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## వైభవంగా యంనంపేట్ శ్రీ గోదా రంగనాధ స్వామి సహిత శ్రీ భూనీలా సమేతి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవం

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మే 10) :**



వేద పండితుల మత్రోచ్చరణల మధ్య స్వామివార్ల కళ్యాణ మహొత్సవం

పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్ శ్రీ రంగనాధ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలలో భగంగా శనివారం శ్రీ గోదా రంగనాధ స్వామి సహిత శ్రీ భూనీలా నమేత వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహొత్సవం ఆలయ కమిటీ చైర్ పర్సన్ నర్రి మంజుల శ్రీశైలం ఆధ్వర్యంలో శ్రీ వేదపండితులు మత్రోచ్చరణల మధ్య వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహొత్సవంలో ఘట్‌కేసర్ సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మండల అధ్యక్షుడు కర్రె రాజేష్, మున్సిపాలిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు పాల్గొని స్వామివారి కళ్యాణ మహొత్సవం తిలకించి. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈఓ భాగ్యలక్ష్మి, ఆలయ కమిటీ డైరెక్టర్లు పత్తెవు పోశెట్టి. పోలగోని శ్రీకాంత్ గౌడ్, శ్రీలత సత్యనారాయణ రెడ్డి, నునావత్ నాగార్జున, మాజీ కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సగ్గు శ్రీనివాస్, పొలగోని సహదేవ్ గౌడ్, పొలగోని కొండల్ గౌడ్, పొలగోని లక్ష్మణ్ గౌడ్, వినోద్, ఇటికాల రామకృష్ణ రెడ్డి, తదితర నాయకులు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రపంచంలో తల్లిని మించిన

# యోధులు ఎవ్వరు లేరు

- ఆణిముత్యం లాంటి సృష్టికర్త అమ్మ
- తనువు చాలించే వరకు పిల్లల బాగు, వారి ఎదుగుదల కోరుకునేదే అమ్మ
- అమ్మ మనసు మంచు కంటే పవిత్రం
- సృష్టిలో అమ్మను మించిన దైవం లేదు
- కుమారులారా ! తల్లిదండ్రులను పంచుకోకండి
- నేడు మాతృ దినోత్సవం సందర్భంగా సూర్య ప్రత్యేక కథనం



అమ్మ ఆణిముత్యం. అమ్మ ప్రేమ మధురం. అమ్మ ఒడిలో దొరికే చల్లదనం ఎక్కడ దొరకదు. నవమాసాలు కడుపులో మోసి పురిటి నొప్పులను భరించి, ప్రసవ వేదన పడి, జన్మనిచ్చిన పిల్లలను చూసి పులకరించి పోతూ.. ఆడజన్మకు సార్ధకత వచ్చిందని తరించిపోతుంది అమ్మ. జన్మనిచ్చిన బిడ్డలకు ఆమె రక్తాన్ని పాలుగా మార్చి పిల్లల ఆకలి తీర్చుతూ.. గోరుముద్దలు తినిపిస్తూ వెన్న మనసుతో ఆప్యాయంగా అనురాగముగా లాలిస్తూ అమృతం అందిస్తుంది. అడగకుండానే పిల్లల అవసరాలను తీర్చగలిగేది అమ్మ. పిల్లలు అంబాడటం, తప్పటడుగులు వేయడం, బుడిబుడి నడకలు చిటికెన వేలు ఊత ఇచ్చి తోడుగా నడిచేదే అమ్మ

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 10) :**

పిల్లలకు లాల పోసి, నుదుటిపై నల్లని బొట్టు పెట్టి, తొట్టిలో వేసి సాంబ్రాణి పొగ పెట్టి, ఉయ్యాల పాట పాడుతూ నిద్ర పుచ్చుతుంది



అమ్మ. అమ్మ మనసు మంచు కంటే పవిత్రమైనది. పొత్తిళ్లలోని పసిపాప సైతం నోరార పిలువగలిగే అంత లలితమైన పదం అమ్మ. అమ్మకు అమ్మ పదానికి వెలకట్టలేము. వృద్ధాప్యంలో ప్రేమ చూపుతుంది. కడుపు మార్చుకొని పిల్లలకు తినిపిస్తుంది. సృష్టిలో అమ్మను మించిన దైవము లేదనేది నగ్న సత్యం. అమ్మ మంచి మార్గాన్ని



చూపిస్తుంది. కష్టపడి చెమటోర్చి పిల్లలను చదివించి ప్రయోజకులను చేస్తుంది. తన పిల్లలు ఎదగాలని నలుగురిలో గౌరవముగా బతకాలని చూస్తుంది. సృష్టికి మూలం అమ్మ. భూదేవికి ఉన్నంత ఓర్పు అమ్మకు మాత్రమే ఉంటుంది. పిల్లలు ఎన్ని కష్టాలు పెట్టిన చిరునవ్వుతో ఆస్వాదిస్తుంది. పిల్లల కంటిలో నలుసు పడిన, కాలుకు ముళ్ళు గుచ్చుకున్న జ్వరం వచ్చిన విలవిలలాడుతుంది అమ్మ మనసు. అమ్మ ఏ స్థాయిలో ఉన్న పిల్లలను మంచిగా ప్రేమగా ఆప్యాయంగా అనురాగముగా చూసుకుంటుంది. అమ్మలోని గొప్పతనం వర్ణనాతీతం. నేటి కుమారులారా ! తల్లిదండ్రులను వృద్ధాప్యంలో పాలుపంచుకోకండి ! అందరు కలిసి జీవించే విధంగా ప్రేమగా చూసుకోండి. చివరి మజిలీలో ప్రేమను పంచండి. ఆస్తుల కోసం అమ్మలను నాన్నలను చంపకండి. తల్లిదండ్రుల ప్రేమ అర్థం కాదు. వారు పోయిన తర్వాత అర్థమవుతుంది. కానీ అప్పుడు ఏమీ చేయలేం. అందుకే మాతృదినోత్సవ సందర్భంగా ఇప్పటినుంచైనా అందరూ తల్లిదండ్రులను ప్రేమించడం నేర్చుకోండి.

**మాతృదేవోభవ :**

మనందరికి ఓ సినిమా గుర్తు ఉండే ఉటుంది. అదే మాతృదేవోభవ...! తనకు క్యాన్సర్ ఉందని తెలిసి భర్త దూరమైన ఓ తల్లి పడే ఆవేదన అందరి నీ కదిలిస్తుంది. తాను చనిపోయేలోగా తన బిడ్డలను ఓ దరికి చేర్చాలని ఆ తల్లి పడే తపన ఆదర్శనీయం. అందుకే ఈ మధ్యకాలంలో వచ్చిన ఓ సినిమాలో ప్రపంచంలో తల్లిని మించిన యోధులు ఎవ్వరు లేరని అన్నాడు హీరో.

# విద్యార్థులు వినూత్న పరిశోధనలకు శ్రీకారం చుట్టాలి

- తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మే 10) :ఐ**

విద్యార్థులు వినూత్న పరిశోధనలకు శ్రీకారం చుట్టాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి తెలిపారు. ఘటికేసర్ మున్సిపాలిటీ, ఘనాపూర్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇంజనీరింగు కళాశాలలో రెండు రోజుల నుంచి ఆరోహణ్-2025 టెక్నికల్ ఫెస్ట్ ముగింపు మరియు వార్షికోత్సవ మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అదితిగా బాలకృష్ణారెడ్డి, గౌరవ తిధిగా జె.ఎన్.టి.యు హైదరాబాద్ డైరెక్టర్ అఫ్ అడ్మిషన్స్ డాక్టర్ బి. బాలునాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు నూతన పరిశోధనలపై ఆసక్తి చూపాలన్నారు. నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. సాంకేతిక, వృత్తి నైపుణ్యాలు లేకుంటే ఎన్ని పట్టాలు ఉన్న శూన్యమేనన్నారు. పరిశ్రమలకు అవసరమయ్యే పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన రోబోటిక్స్, పోస్టర్ పేపర్ ప్రజెంటేషన్లను తిలకించారు. తమ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యమని కేపిఆర్ఐటి కళాశాల చైర్మన్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, కార్యదర్శి రాకేష్ రెడ్డి, డైరెక్టర్ సుధీర్ ప్రేమ్ కుమార్, ప్రిన్సిపల్స్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనాద్ కశ్యప్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## తాండూరు కు చెందిన డాక్టర్ జయప్రసాద్ కు వీసా హెల్త్ అవార్డు.....

- అవార్డును అందించిన "ముగ్గురు "మంత్రులు
- డాక్టర్ కు ప్రశంశాల వెల్లువ



మంత్రుల చేతుల మీదిగా అవార్డు అందుకుంటున్న డాక్టర్.

**తాండూరు, మేజర్ న్యూస్(మే 10) :**

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ ఎం. జయప్రసాద్ కు ఉత్తమ వీసా హెల్త్ అవార్డు లభించింది. ఈ మేరకు హైదరాబాద్ నగరంలోని జె. ఆర్. సి. కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం నాడు రాత్రి జరిగిన ఒక కార్యక్రమం లో ఈ అవార్డును అందుకున్నారు.రాష్ట్ర మంత్రులైన దామోదర్ రాజ నర్సింహా, శ్రీధర్ బాబు, సీతక్కల చేతుల మీదిగా ఈ వీసా హెల్త్ అవార్డును అందుకున్నారు.ఉభయా రాష్టంలో ప్రముఖ వైద్య సేవలు అందించిన వారికి ఈ అవార్డులు బహుకరించారు.గుండె పోటు, క్యాన్సర్, తదితర అంశాలపై ప్రత్యేక సదస్సు లు ఏర్పాటు చేయడంతో పాటు, ఉత్తమ వైద్య సేవలు అందించిన డాక్టర్ జయప్రసాద్ కు వీసా హెల్త్ అవార్డు లభించింది. ఉత్తమ వైద్య సేవలు అందించిన డాక్టర్ జయప్రసాద్ ను మంత్రులు ప్రత్యేకంగా అభినందించారు. గతంలో కూడా డాక్టర్ జయప్రసాద్ వైద్య సేవకు సంబంధించి ప్రముఖులచేత ఎన్నో అవార్డులు అందుకున్నారు. వైద్య రంగంతో పాటు ఇక్కడి ప్రజల్లో కూడా డాక్టర్ జయప్రసాద్ కు మంచి పేరు కలిగివుంది.

## మల్కాజిగిరి ప్రభుత్వ దవాఖానలో అరుదైన దంత శస్త్రచికిత్స

- డిఎం హెచ్వో డా. సీ. ఉమా గౌరి
- రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళకు విజయవంతంగా బోన్ ప్లాటింగ్
- ప్రభుత్వ సేవలపై ప్రజల్లో విశ్వాసం




అరుదైన దంత చికిత్స అందిస్తున్న దంత వైద్యులు డాక్టర్ వినోద్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,10) :**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ అత్యాధునిక వైద్య సదుపాయాలు సమృద్ధిగా లభిస్తున్నాయన్నది మల్కాజ్‌గిరిలో మరోసారి రుజువైంది. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆధునిక డెంటల్ కేర్ యూనిట్‌లో ఇటీవల అరుదైన దంత శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించబడింది.రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నర్మద అనే మహిళకు మాక్సిల్లా ఎముక (పిరమిడల్ లెఫోర్ట్ 2 (ఫ్రాక్చర్) విరిగింది. చికిత్స కోసం ఆమె మల్కాజ్‌గిరి ప్రభుత్వ దవాఖానను ఆశ్రయించగా, డెంటల్ సర్జన్ డాక్టర్ పి. వినోద్ నేతృత్వంలో లోకల్ అనస్తీషియా (మత్తు ఇంజెక్షన్) ద్వారా బోన్ ప్లాటింగ్‌తో ఫ్రాక్చర్ రిడక్షన్ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది.పూర్తిగా ఉచితంగా అందిన ఈ చికిత్స, ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షల రూపాయలు ఖర్చయ్యే చికిత్సలకు సమానమైందని వైద్య వర్గాలు పేర్కొంటున్నాయి. ఆధునిక వైద్య పరికరాలతో అందుబాటులో ఉన్న డెంటల్ కేర్ యూనిట్ సేవలు ప్రజల్లో ప్రభుత్వ వైద్య వ్యవస్థపై నమ్మకాన్ని పెంచుతున్నాయి.

ఈ సందర్భంగా మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ సి. ఉమా గౌరి మాట్లాడుతూ "మల్కాజ్‌గిరి ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పి. వినోద్ ఆధ్వర్యంలో అత్యాధునిక డెంటల్ సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. ప్రజలు ప్రైవేట్ దవాఖానలకు వెళ్లకుండా ఈ ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆధునిక సాంకేతికతతో అందిస్తున్న ఈ చికిత్సలు ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలకంగా నిలుస్తున్నాయి" అని ఆమె తెలిపారు.



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.సీ.ఉమా గౌరీ

### సీసీఐ కంపెనీలో నైట్ డ్యూటీలో చనిపోయిన హుసేన్ అలీ కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం చెల్లించా

# కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్

## ♦యాజమాన్యం పోలీసులతో కుమ్మక్కై ఎలాంటి పంచనామా చేయకుండా దౌర్జన్యంగా కార్మికులను బెదిరించి డెడ్ బాడీని తాండూర్ ప్రభుత్వ హాస్పిటల్ మార్చురులో వేశారు

## ఇలాంటి అరాచకాలని తీవ్రంగా ఖండిస్తున్నాం సిఐటియు నాయకులు శ్రీనివాస్

**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మే 10 :**

సిఐటియు సీసీఐ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ సిసిఐ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శరణప్ప మాట్లాడుతూలి చనిపోయిన కార్మికుని కుటుంబానికి సీసీఐ యాజమాన్యం 25 లక్షలు చెల్లించాలని వారి కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు శుక్రవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో నైట్ డ్యూటీ చేయడానికి ఒప్పంద కార్మికుడు కా హుస్సేన్ హాలీ పంప్ హౌస్ లో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు చనిపోవడం జరిగింది చూసిన తోటి కార్మికులు యాజమాన్యానికి కార్మికులకు తెలియజేయగా యాజమాన్యం లి శనివారం ఉదయం 4 గంటలకు శవాన్ని పంచనామా లేకుండా పోలీసులు యాజమాన్యం కుమ్మక్కై కార్మికులను బెదిరిస్తే డెడ్ బాడీని ఆంబులెన్స్ లో వేసి తాండూర్ జిల్లా ప్రభుత్వ దవఖానకు పంపించడం జరిగింది యాజమాన్యం చేసే అరాచకాలని తీవ్రంగా ఖండించారు. ఉదయం సమాచారం తెలుసుకున్న కార్మికులు రాజకీయ నాయకులు కార్మిక సంఘ నాయకులు చేరుకొని కార్మికుల కుటుంబ సభ్యులు గేటు దగ్గర చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు, పోలీస్ శాఖ, యాజమాన్యానికి కార్మికులకు నాయకులకు వివిధ దఫాలుగా చర్చ జరిపించినారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలు బతకాలంటే 25 లక్షల రూపాయలు డిమాండ్ చేస్తూ చిన్న పిల్లలు తండ్రిని పోగొట్టుకున్న పిల్లలకు భర్తని పోగొట్టుకున్న భార్యకు న్యాయం చేయాలనీ కార్మికులు అందరూ ఆందోళన చేశారు . ఈ కార్యక్రమంలో సీ . సీ.ఐ.కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శరనప్ప టి.ఆర్.ఎస్. నాయకులు మాజీగ ఉపసర్పంచ్ హేమంత్ కుమార్. కాంగ్రెస్ నాయకులు,మాజీ ఎం.పీ.టీ.సీ. రాజకుమార్. కార్మికులు నాయకులు మధ్యనే చర్చ జరుగుతున్నది. సీసీఐ యాజమాన్యం కంపెనీలో కార్మికులు చనిపోతే కుటుంబ సభ్యులకు నష్టపరిహారం చెల్లించకుండా వారి కుటుంబ సభ్యులకు రావాల్సిన సౌకర్యాలు కల్పించకుండా కాంట్రాక్టు కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందని సీసీఐ యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు



# విద్యుత్ షాక్ సర్క్యూట్ తో చెరుకు పంట దగ్ధం

**కాలిపోయిన మోటార్, కేబుల్, సర్వీస్ ఫైర్ రూ.2 లక్షలకు పైగ నష్టం**
**-వేలాడుతున్న కరెంటు వైర్లు కొంప ముంచాయంటున్న రైతు జితేందర్ రెడ్డి**

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (మే 10):**

పంట పొలాల్లో వేలాడుతున్న లూజ్) విద్యుత్ వైర్లు ఓ రైతు కొంప ముంచాయి. పలు మార్లు లూజ్ వైర్లను బాగుచేయాలని పిర్యాదు చేసిన విద్యుత్ అధికారులు పట్టించుకోలేదు. దీంతో ఓ రైతు విద్యుత్ షాక్ సర్క్యుట్లో చెరుకు పంట సుమారు రూ.2 లక్షలకు పైగ నష్టం పోయిన సంఘటన పెద్దేముల్ మండలంలో శనివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.పెద్దేముల్ గ్రామానికి చెందిన రైతు జితేందర్రెడ్డి (దోర) సుమారు మూడున్నర ఎకరాల పంట పోలంలో చెరుకు పంటను సాగు చేశాడు. శనివారం మధ్యాహ్నం సుమారు 12 నుండి ఓంటి గంట మధ్య సమయంలో వ్యవసాయ పంట పోలంలో వ్రేలాడుతున్న విద్యుత్ వైర్లు ఒక దానికి ఒకటి తగిలి మంటలు రేగి పంట పోలంలో పడటంతో చెరుకు పంట పూర్తిక కలి పోయింది. ఈ విషయాన్ని గమ నించిన తోటి రైతులు సంబంధిత రైతుకు ఫిర్యాదు చేయడంతో వారు వచ్చి మంటలను చల్లార్చిన లాభం లేకుండా పోయింది. దీంతో సుమారు రూ.2 లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని రైతు జితేందర్రెడ్డి తెలియచేశారు. పంబలు ఎదిగే సమయంలో పంట షాక్ సర్క్యుట్లో పాడు కావడంతో ఎంతో భాదగా ఉందని రైతు వాపోతున్నాడు. పంట పొలాల్లో విద్యుత్ వైర్లు వ్రేలాడుతున్నాయని మండల విద్యుత్ అధికారులకు పలు మార్లు విన్నవించిన కనీసం పట్టించుకోక పోవడం సిగ్గు చేటని పలువురు రైతులు అంటున్నారు. పంట నష్టంపై విద్యుత్ అధికారులు బాధ్యత వహించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో సంబంధిత విద్యుత్ అధికారులు రైతుల పోలాల్లో విద్యుత్ వైర్లు వ్రేలాడుతున్నాయని, పంట పొలాల వద్ద ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఫీజులు పోయాయని పిర్యాదులు చేస్తే వెంటనే స్పందించేదని, ప్రస్తుతం పిర్యాదులతో పాటు సమస్యలపై మేరా యించిన కనీసం కనుకరించే వారు లేరని రైతులు అంటున్నారు. ఇప్పటి కైన ఉన్నత తాధికారులు స్పందించి రైతులు పంట పొలాల్లో వ్రేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలని, విద్యుత్ షాక్ సర్క్యుట్లో చెరుకు పంట కాలిపోయిన రైతుకు న్యాయం చేయాలని. కోరుతున్నాడు. మూడున్నర ఎకరాల చెరుకు పంటతో పాటు విద్యుత్ మోటార్, కేబుల్ వైర్, సర్వీస్ వైరు పూర్తి గ కాలిపోయిందని రైతు జితేందర్రెడ్డి తెలియచేశాడు.



### సి సిఐ కర్మాగారంలో ఓ కాంటాక్ట్ కార్మికుడు

# అనుమానాస్పద స్థితిలో మృతి

## ◆ అన్న ఫిర్యాదు కేసు నమోదు ఎస్ఐ విట్టల్ రెడ్డి వెల్లడి

**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మే 10 :-**

కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సి సి ఐ కర్మాగారంలో ఓ కార్మికుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాలు కరణ్ కోట్ గ్రామానికి చెందిన ఖాసీం అలీ, హుస్సేన్ అలీ(39) గత 15 సంవత్సరాల నుండి అన్నదమ్ములు సీసీఐ ఫ్యాక్టరీలో కాంట్రాక్ట్ పద్దతిన కార్మికులుగా పనిచేస్తున్నారు.ఖాసీం అలీ పేయింటర్ గా పనిచేస్తుండగా.. హుస్సేన్ అలీ ఫ్యాక్టరీలోని పంపుహౌస్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి 10గంటల ప్రాంతంలో ఇద్దరు అన్నదమ్ములు ఫ్యాక్టరీలో నైట్ డ్యూటీకి హాజరయ్యారు. అర్ధ రాత్రిలో రెండు గంటల సమయంలో ఖాసీం అలీ తోటి కార్మికుడు హన్మంతుతో కలిసి తమ్ముడు పనిచేస్తున్న పంపుహౌస్ వద్దకు వెళ్లి చూడగా హుస్సేన్ అలీ స్పృహ కోల్పోయి కనిపించాడు. దగ్గరకు వెళ్లి లేపినా లేవలేదు. దీంతో వెంటనే చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు హుస్సేన్ అలీ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.



కుటుంబ సభ్యులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారని ఎస్ఐ విట్టల్ రెడ్డి పేర్కొన్నారు కేసు నమోదు చేసుకొని విచారణ చేపడతామని పేర్కొన్నారు

**కార్మిక సంఘాల నాయకులు కంపెనీ ముందు ఆందోళన**

విషయం తెలుసుకున్న కార్మిక సంఘాలు కుటుంబీకులు సంఘీభావంగా కర్మాగారం ముందు ఆందోళన దీంతో కుటుంబీకులు, కార్మిక సంఘం నాయకులు కర్మాగారం వద్ద కాసేపు ఆందోళనకు దిగారు. ఆరోగ్యంగా ఉండే హుస్సేన్ అలీ మరణించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం చేశారు. గుండె పోటుతో గాని, ఇతర కారణాల వల్ల మృతి చెంది ఉండవచ్చని, దీనిపై విచారణ చేపట్టాలని (హుసేన్ అలీ మృతుడు) అన్న ఖాసీం అలీ డిమాండ్ చేశారు దీనితో పోలీసులు రంగ ప్రవేశం చేసి కంపెనీ ముందు ఇలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా



# భారత సైనికులకు ఘట్‌కేసర్ లో సంఘీభావ ర్యాలీ

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే, 10):**




ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా చేపట్టిన సందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఘట్‌కేసర్ కేంద్రంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద పహల్గాం మృతులకు, వీరమరణం పొందిన సిఆర్పిఎఫ్ జవాన్ తిక్క సందీప్ చిత్రపటానికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. మాజీ ఎంపీపీలు సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, నాయకులు మారం లక్ష్మారెడ్డి, బండారి అంజనేయులు గౌడ్, బచ్చు నాగేష్, కమలాకర్, కృపానిది, సిరాజ్, పల్లె విజయ్ గౌడ్,కాలేరు రామోజీ, గుండ్ల బాలరాజు, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, బొక్క ప్రభాకర్ రెడ్డి, రేసు లక్ష్మారెడ్డి, కొంతం అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.